# నినాదం

తెలంగాణ ప్రాంతీయం — నిఖార్సైన జర్నలిజం

శుక్రవారం 2 జనవరి 2026




## రోడ్డు ప్రమాదాల నివారణ అందరి బాధ్యత

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):**

రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ స్పష్టం చేశారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన రోడ్డు భద్రత మహోత్సవాల వాల్ పోస్టర్, కరపత్రికలను గురువారం ఐడివైసి కార్యాలయంలో ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు భద్రతను సరదాగా తీసుకోవద్దని, చిన్న నిర్లక్ష్యం కూడా ప్రాణాంతక ప్రమాదాలకు దారి తీస్తుందని హెచ్చరించారు. ముఖ్యంగా అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం, ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించడం వంటి చర్యలు ప్రమాదాలకు ప్రధాన కారణాలు అవుతున్నాయని పేర్కొన్నారు. వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగం, వేగ నియంత్రణ, రహదారి సంకేతాల పాటన వంటి భద్రతా నియమాలను అనుసరించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం జనవరి మాసం మొత్తాన్ని జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు నిర్వహిస్తోందని తెలిపారు. రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టీఓ సంధాని మహ్మద్, ఎస్సైజ్ ఈఎస్ శ్రీనివాస్, ఇరిగేషన్ ఈ ఈ ప్రసాద్, ఉద్యాన అధికారి సునీల్, యువజన సర్వీసులు శాఖ అధికారి రఘు, ట్రైని డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, రవాణా శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## హిందువులపై దాడులకు నిరసనగా ర్యాలీ

**మహాదేవపూర్ జనవరి 1, (నినాదం):**

బంగ్లాదేశ్ లో హిందువులపై జరుగుతున్న దాడులకు నిరసనగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలో విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ నాయకులు మాట్లాడుతూ బంగ్లాదేశ్ లో హిందువుల పై జరుగుతున్న దాడులను ఆపాలని, హిందువుల జోలికి, హిందూ దేవాలయాల జోలికి ఎవరైనా వస్తే హిందువులంతా ఐకమత్యంతో పోరాడాలని వారు పిలుపునిచ్చారు. విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు బెంబేరి దేవరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ర్యాలీలో బజరంగ్ దళ్ స్టేట్ కన్వీనర్ శివరాం, వరంగల్ మహానగర అధ్యక్షుడు జైపాల్ రెడ్డి, వి హెచ్ పి జిల్లా కార్యదర్శి మధుసూదన్, బజరంగ్ దళ్ జిల్లా సంయోజక్ శ్యామ్ లాల్, బిజెపి, ఏబీవీపీ, బజరంగ్దళ్ నాయకులు కార్యకర్తలతో పాటు అయ్యప్ప దీక్ష పరులు హిందూ సంఘాల కార్యకర్తలు పాల్గొన్నారు.



## మంత్రి శ్రీధర్ బాబు చిత్ర పటానికి క్షీరాభిషేకం

**మహాదేవపూర్ జనవరి 1,(నినాదం):**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కుదురుపల్లి అభయ ఆంజనేయ స్వామి దేవాలయానికి ధూప దీప నైవేద్య పథకం మంజూరు చేసిన ఐటి పరిశ్రమల శాఖ మంత్రి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చిత్ర పటానికి గ్రామ ప్రజలు క్షీరాభిషేకం చేశారు.మంథని నియోజకవర్గంలోని పెద్దపల్లి జిల్లా,భూపాలపల్లి జిల్లాలోని పలు దేవాలయాలకు సంబంధించిన ధూప దీప నైవేద్యాలు పథకంలో భాగంగా కుదురుపల్లి గ్రామం లోని అభయ ఆంజనేయ స్వామి దేవాలయానికి ధూప దీప నైవేద్య పథకం గ్రామానికి మంజూరు చేయాలని మంత్రి దృష్టి కి తీసుకుపోవడంతో ధూప దీప నైవేద్య పథకంలో భాగంగా కుదురుపల్లి అభయ ఆంజనేయ స్వామి దేవాలయానికి పథకం మంజూరు చేసినందుకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేరున ఆలయంలో అర్చన చేశారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు కు దేవాదాయశాఖ మంత్రి కొండ సురేఖ కు రాష్ట్ర దేవాదాయశాఖ ప్రిన్సిపాల్ సెక్రెటరీ శ్రీ శైలజ రామయ్యర్ తో పాటు రాష్ట్ర టీపీసీసీ ప్రధాన కార్యదర్శి శ్రీ దుద్దిళ్ళ శ్రీను బాబు కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో మాజీ పిఏసిఎస్ చైర్మన్ చల్ల తిరుపతి రెడ్డి, గ్రామ సర్పంచ్ చల్ల సమ్మిరెడ్డి. ఉప సర్పంచ్ ఆమురాజి యశోద రవి,మాజీ సర్పంచ్ లు కోట లక్ష్మీ సమ్మయ్య,తలారి సరిత గట్టయ్య,మాజీ ఉప సర్పంచ్ దొడ్ల అశోక్,చల్ల సాంబశివ,కుమ్మరి దేవేందర్,ఆమురాజి నాగరాజు,చల్ల బాపు,సోయం సమ్మయ్య,రాకెష్,మణికంఠ,ప్రశాంత్, కార్యకర్తలు గ్రామస్తులు ఆలయ అర్చకులు నిశాంత్ పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత మాసోత్సవాల పోస్టర్ల ఆవిష్కరణ

**ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, ఎస్పీ డాక్టర్ శబరీష్**





**మహబూబాబాద్ జనవరి 1(నినాదం):**

గురువారం కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ కలెక్టరేట్ లోని తన చాంబర్ లో రోడ్డు భద్రత మాసోత్సవాల పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జనవరి 1, 2026 నుండి జనవరి 31, 2026 వరకు జాతీయ రోడ్డు భద్రత అవగాహన మాసోత్సవాలు - 2026 నిర్వహించనున్నట్లు దీని యొక్క నేపథ్యం సీక్ సే సురక్ష టెక్నాలజీ సే పరివర్తన అని అందుకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. రోడ్డు భద్రత వారోత్స కరపత్రాలను పంచడం బ్యానర్లను ఏర్పాటు చేయడం వాటిని జిల్లా కలెక్టర్, ఎస్పీ ల చేతుల మీదుగా విడుదల చేయడం రోడ్డు భద్రత ప్రతిజ్ఞను చేయించడం జరుగుతుందని, పాఠశాల కూడళ్ళలో బ్యానర్లను పోస్టర్లను అంటించడం సీట్ బెల్ట్ గురించి ప్రజలకు అవగాహన కల్పించడం, హెల్మెట్ ధరించడం దీనికి సంబంధించి పాఠశాల, కాలేజీల విద్యార్థులతో ర్యాలీలు నిర్వహించడం కరపత్రాలను పంపిణీ చేయడం ఉల్లంఘించిన వారిపై చర్యలపై అవగాహన కల్పించడం 01-01-2026 నుండి 03-01-2026 వరకు జరుగుతుందని అన్నారు. డ్రైవర్లకు కంటి పరీక్షలు నిర్వహించడం, స్కూల్ బస్సుల భద్రతను పరీక్షించడం, విద్యార్థులచే వ్యాసరచన క్విజ్ పోటీలు వేగ నియంత్రణ మీద తనిఖీలు బైక్ ర్యాలీలు నిర్వహిస్తూ కరపత్రాలను పంపిణీ చేయడం జరుగుతుందని, పాదాచారుల భద్రత గురించి అవగాహన కల్పించడం పోలీసు రవాణా మరియు ఆర్ అండ్బి అధికారులచే 04-01-2026 నుండి10-01-2026 వరకు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. అధికలోడు మరియు అధిక ప్రయాణికులతో వెళ్తున్న వాహనాలను తనిఖీలు చేయడం ఎన్ఎ స్ ఎస్/ఎన్ సి సి వాలంటీర్ల ను ర్యాలీలో పాల్గొని టాక్సీ, ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రత ప్రయాణికుల భద్రత గురించి అవగాహన కల్పించడం ముగ్గుల పోటీలు నిర్వహించడం జిల్లాలో ఉన్న గ్రామాల్లో ఉత్తమ రోడ్డు భద్రతను పాటిస్తున్న ఒక గ్రామాన్ని ఎన్నుకోవడం సినిమా హాల్లో ప్రదర్శనలు చేయడం వాహనాల ఫిట్నెస్ మరియు పొల్యూషన్ పత్రాలను తనిఖీలు చేయడం 11-01-2026 నుండి 17-01- 2026 వరకు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. విద్యార్థులచే పెయింటింగ్ పోటీలను నిర్వహించడం ఆర్టీసీ డ్రైవర్లకు రోడ్డు భద్రతలను అవగాహన కల్పించడం ప్రతి ఆర్టీవో ఆఫీస్ లో 15 నిమిషాలు ఆడియో మెసేజ్ ద్వారా రోడ్డు భద్రత గురించి అవగాహన కల్పించడం పాఠశాలల్లో వర్క్ షాప్స్ నాటకాల ద్వారా అవగాహన సైకిల్ ర్యాలీలు, ఎలక్ట్రిక్ వాహనాల ద్వారా పర్యావరణ భద్రతతో రోడ్డు భద్రత నిర్వహించడం జిల్లా రోడ్డు భద్రతా కమిటీ ద్వారా బ్లాక్ స్పాట్లను సరి చేయడం బస్టాండు ఆటో స్టాండ్లలో కరపత్రాలను పంపిణీ చేయడం పిల్లలచే రోడ్డు భద్రత గురించి ఆటపాటల తో అవగాహన కల్పించడం 18-01-26 నుండి 24-01-26 వరకు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ప్రజా రవాణా భద్రత గురించి వాటికి సంబంధించిన ఆప్స్ గురించి ప్రమాదాలకు ప్రతి స్పందించడం రేడియం స్టిక్కర్స్ గురించి అవి లేని భారీ వాహనాల మీద తనిఖీలు ప్రథమ చికిత్స అత్యవసర ప్రమాదాలకు ప్రతిస్పందించడం వైద్యశాఖ, రెడ్ క్రాస్ వారిని భాగస్వాములను చేయడం మీడియా ద్వారా అవగాహన కల్పించడం నివేదికలను మీడియా ద్వారా తెలియపరచడం 25-01-26 నుండి 30-01-26 వరకు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. 31-01-26 ఉత్తమ అధికారులను, వాలంటీర్లను, పాఠశాలలకు, డ్రైవర్లకు అవార్డులు పంపిణీ నెలవారి నివేదికలను జరిగిన కార్యక్రమాలను తెలియజేయడం జరుగుతుందని అన్నారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆర్టీవో జైపాల్ రెడ్డి, మోటార్ వెహికల్ఇన్స్పెక్టర్లు సాయిచరణ్, డిపిఆర్ఓ రాజేంద్రప్రసాద్, పాల్గొన్నారు.





## లైవ్ మండల ఉపాధ్యక్షుడిగా బానోత్ యాకుబ్ నాయక్

**డోర్నకల్/ దంతాలపల్లి జనవరి 01(నినాదం)**

మహబూబాద్ జిల్లా దంతాలపల్లి మండలం లైవ్ లంబాడీల ఐక్యవేదిక ఉపాధ్యక్షుడిగా బానోత్ యాకుబ్ నాయక్ ను ఏకగ్రీవంగా నియమించారు.లైవ్ రాష్ట్ర సమన్వయకర్త గుగులోత్ రమేష్ జాదవ్ నియమక పత్రాన్ని అందజేశారు.మండల ఉపాధ్యక్షులుగా నియమకమైన బానోత్ యాకుబ్ నాయక్ మాట్లాడుతూ లంబాడీలకు జరిగే అన్యాయాలపై పోరాడుతూనే ఉన్నానని,భవిష్యత్తులో కూడా లంబాడీల ఐక్యవేదిక జాతి అభివృద్ధి కొరకు ఏ పిలుపునిచ్చిన కలిసి పని చేస్తానని తెలిపారు.

## ట్రాఫిక్ నియమాలను పాటించాలి

**జిల్లా ఎంవీఐ సమ్మానీ**

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):**

ప్రతి ఒక్కరు ప్రమాదాల నివారణను బాధ్యతగా తీసుకుని ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలని జిల్లా ఎంవీఐ సమ్మాని అన్నారు. గురువారం భూపాలపల్లి డిపోలో రోడ్ సేఫ్టీ మంత్ – 2026 కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంవీఐ సమ్మానీ రోడ్డు భద్రత ప్రాముఖ్యతను వివరించి, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాల్సిన

## నూతన సంవత్సర వేడుకలలో 281
# డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు

**కరీంనగర్ పోలీసు కమీషనర్ గౌష్ ఆలం**

**కరీంనగర్, జనవరి 1(నినాదం)**

నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా పోలీసులు ముమ్మర తనిఖీలు చేపట్టారు. డిసెంబర్ 31 రాత్రి నిర్వహించిన ప్రత్యేక తనిఖీల్లో ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకున్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్: మద్యం సేవించి వాహనాలు నడిపిన 281మందిపై కేసులు నమోదు చేశారు. ప్రమాదాల నివారణే ధ్యేయంగా నిర్వహించిన ఈ తనిఖీల్లో పట్టుబడిన 281 వాహనాలను సీజ్ చేయడం జరిగింది.అదేవిధంగా కమీషనరేట్ వ్యాప్తంగా నంబర్ ప్లేట్ లేని లేదా సరైన ధ్రువపత్రాలు లేని 224 వాహనాలను సీజ్ చేసారు.ట్రాఫిక్ ఉల్లంఘనలు నిబంధనలు పాటించని వాహనదారులపై భారీగా జరిమానాలు విధించారు. కాంటాక్ట్ ఈ-చలాన్: 68 కేసులు రూ. 35,000 జరిమానా,నాన్-కాంటాక్ట్ ఈ-చలాన్: 1025 కేసులు రూ. 4,97,875 జరిమానా విధించారు. ఈ



సందర్భంగా సిపి మాట్లాడుతూ,ప్రజల రక్షణ కోసం పోలీసులు రాత్రంతా విధుల్లో ఉండి నిఘా కొనసాగించారని తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్ వల్ల కలిగే ప్రమాదాల పట్ల అవగాహన కల్పించినప్పటికీ, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. ఈ తనిఖీల వల్ల ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా వేడుకలు ప్రశాంతంగా ముగిశాయని ఆయన తెలిపారు.శాంతిభద్రతల పరిరక్షణకు సహకరించిన ప్రజలకు అంకితభావంతో పనిచేసిన పోలీస్ సిబ్బందికి సిపి అభినందనలు తెలియజేశారు.

## డోర్నకల్ నియోజకవర్గంలో
# బీఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయం

**మాజీ మంత్రి రెడ్యానాయక్ కు మర్యాదపూర్వకంగా కలిసిన బీఆర్ఎస్ నాయకులు**





**డోర్నకల్/మరిపెడ జనవరి 01(నినాదం)**

డోర్నకల్ నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత మాజీ మంత్రి రెడ్యానాయక్ ను వారి స్వగృహం ఉగ్గంపల్లిలో బీఆర్ఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.డోర్నకల్ నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న నాయకుడు మాజీ మంత్రి రెడ్యానాయక్ అని అన్నారు.డోర్నకల్ నియోజకవర్గంలో వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో బీఆర్ఎస్ జండా ఎగరడం ఖాయమన్నారు. మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ నవీన్ రావు,ఏ వన్ క్లాస్ కాంట్రాక్టర్ అచ్యుతా రావు,మాజీ జెడ్పిటిసి శారద రవీందర్ నాయక్,మాజీ ఎంపీపీ గుగులోత్ శారదా రవీందర్ నాయక్,బీఆర్ఎస్ నాయకులు వేంకన్నా,బీఆర్ఎస్ సర్పంచులు,మాజీ సర్పంచులు,మాజీ వార్డ్ మెంబర్లు,మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు...

## మృతుని కుటుంబానికి సహాయం

**భీమదేవరపల్లి జనవరి 1 (నినాదం);** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని కొప్పూరు గ్రామానికి చెందిన కొమ్ముల ఆంజనేయులు గత నెల 25వ తేదీ న హనుమకొండ సిద్దిపేట ప్రధాన రహదారిపై ఎల్కతుర్తి మోడల్ స్కూల్ దగ్గరలో జరిగిన రోడ్డు ప్రమాదంలో అక్కడికక్కడే మరణించాడు మృతుని తండ్రి కొమ్ముల కుమారస్వామి కలిసి ఓదార్చారు. మృతుడు కొమ్ముల అంజి( 20)ములకనూర్ డైరీ పాల వాహనం నడుపుతూ తన కుటుంబాన్ని పోషించే వాడు, అతని మరణం తో వారి కుటుంబం దుఃఖ సముద్రం లో నిండి పోయింది,ఈ సందర్భంగా వారి కుటుంబానికి సామాజిక వేత్త సాతూరి మధుకర్ ధర్మ సమాజ్ పార్టీ



మండల అధ్యక్షులు మంద రాజు ,అంజి కుటుంబానికి 50 కిలో ల బియ్యం, నేలకు సరిపడా కిరణ సామాను అందజేయడం జరిగింది.

## ఫోటో, వీడియోగ్రఫీ కార్యవర్గ ఎన్నిక

**ధర్మపురి, జనవరి 01( నినాదం)**

ఫోటో మరియు వీడియో గ్రాఫర్స్ సమాజంలో కీలక పాత్ర పోషిస్తూ ప్రజల జీవితాల్లోని ముఖ్యమైన క్షణాలను చిరస్థాయిగా నిలుపుతున్నారని ఫోటో వీడియో సంఘ ప్రతినిధులు అయ్యోరి సత్యం , మెరుగు రమేష్ అన్నారు. ధర్మపురి, బీర్పూర్ మండల ఫోటో, వీడియోగ్రఫీ నూతన కార్యవర్గాన్ని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఎన్నిక అనంతరం ప్రమాణ స్వీకారం చేశారు. అధ్యక్షులుగా ఎంపటి రాజేంద్ర ప్రసాద్ఉపాధ్యక్షులు గా మెండు హరీష్ పటేల్ మరియు ముడిమడుగు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా బొమ్మిడి రమేష్ కోశాధికారి గా ఆడెపు సతీష్ , సంయుక్త కార్యదర్శిగా దుర్గం శంకర్, ప్రచార కార్యదర్శి గా దుర్గం సుధాకర్ నేత ను నూతన కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికలను జిల్లా ఉపాధ్యక్షులు అయ్యోరి సత్యం మాజీ కోశాధికారి మెరుగు రమేష్, సల



హాదారులు రేచవేని శ్రీనివాస్, ముఖ్య సలహా దారులు వేముల రమేష్ ల ఆధ్వర్యంలో నిర్వహించారు. జగిత్యాల జిల్లా నాయకులు , జగిత్యాల పట్టణ నాయకులు హాజరై నూతన పదవీ బాధ్యతలు స్వీకరించిన యూనియన్ కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపి శాలువతో సన్మానించారు. యూనియన్ మరింత బలోపేతం కావాలని, సభ్యుల సంక్షేమం కోసం ఐక్యతతో పనిచేయాలని సూచించారు పలువురు నాయకులు సూచించారు.

# జమ్మికుంట మున్సిపల్‌పై బీజేపీ జెండా ఎగరేస్తాం

**ఈటల చేసిన అభివృద్ధి తప్ప కౌశిక్ రెడ్డి చేసింది ఏమీ లేదు**

**బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు**

**జమ్మికుంట, జనవరి 1 (నినాదం)**

రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో జమ్మికుంట మున్సిపాలిటీ పైన బీజేపీ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా బీజేపీ కార్యకర్తలు పనిచేయాలని బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు,మున్సిపల్ మాజీ చైర్మన్ శీలం శ్రీనివాస్,జమ్మికుంట మాజీ సర్పంచ్ ఏర్రంరాజు సురేందర్ రాజు లు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. గురువారం జమ్మికుంట పట్టణంలోని పద్మశాలి భవన్ లో బీజేపీ మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశం పట్టణ మాజీ అధ్యక్షుడు జీడి మల్లేష్ అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్రమోడీ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని,రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక పాలనను ప్రజలకు తెలపాలని బీజేపీ కార్యకర్తలకు సూచించారు. గతంలో హుజురాబాద్ నియోజకవర్గాన్ని ఈటల





రాజేందర్ గారు అన్ని రకాల అభివృధి చేశారని,నేటికీ ఆయన చేసిన అభివృద్ధే కనపడుతుంది తప్ప కాంగ్రెస్ ప్రభుత్వం గానీ,స్థానిక ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి గానీ చేసింది శూన్యం అని నాయకులు స్పష్టం చేశారు.గత ఎన్నికల్లో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సెంటిమెంట్ బ్లాక్ మెయిల్ చేసి గెలిచాడని,గెలిచిన తర్వాత నియోజకవర్గం ప్రజలను పట్టించుకున్న పాపాన పోలేదని బీజేపీ నాయకులు మండిపడ్డారు.కాంగ్రెస్ నాయకులు రెండు సంవత్సరాల కాలంలో జమ్మికుంట మున్సిపాలిటీకి ఏం చేసింట్రో చెప్పాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు బిఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులకు ఓట్లు అడిగే నైతిక అర్హత లేదన్నారు . రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో గతంలో ఈటల రాజేందర్ గారు చేసిన అభివృద్ధి చెప్పి ప్రజలను ఓట్లు అడుగుతామని వారు స్పష్టం చేశారు. కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు, కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్,మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ గార్ల సహకారంతో జమ్మికుంట మున్సిపాలిటీని అభివృద్ధి పరుస్తామని పట్టణ ప్రజలకు బిజెపి నాయకులు హామీ ఇచ్చారు. విజ్ఞులైన జమ్మికుంట పట్టణ ప్రజలు బిజెపి అభ్యర్థులను గెలిపించి అభివృద్ధికి సహకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ హుజూరాబాద్ నియోజకవర్గ కన్వీనర్ మాడ గౌతమ్ రెడ్డి,మహిళా మోర్చ జిల్లా అధికార ప్రతినిధి రమా రెడ్డి, పల్లపు రవి, కొమ్ము అశోక్, నసీరుద్దీన్, పోడేటి అనిల్, ఇటుకల సరూప, గర్రెపల్లి నిరుపా రాణి, మోతె స్వామి, కేశ స్వరూప, పత్తి జనార్దన్ రెడ్డి, సట్ల సునీల్, బైరి సత్యం, గండికోట సమ్మయ్య, బల్సుకురి రాజేష్, ఊడుగుల మహేందర్,శనిగరపు రవి,గుర్రం పరుశురాం గట్టు రాకేష్ కడెం సతీష్ అహ్మద్ పాషా పుల్లూరు ప్రశాంత్ పసునూటి శివ లల్లా కొండపర్తి ప్రవీణ్ ముకుంద సుధాకర్ యాంసాని సమ్మయ్య ఎర్ర వెంకటేష్ రావుల మైపాల్ అప్పల రవీందర్ పోలు వెంకటేష్ మంతిని అశోక్ మేడిపల్లి కుమార్ కవంపల్లి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు

# రోడ్డు భద్రత నియమాలు ప్రతి ఒక్కరు పాటించాలి

**మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కంచే వేణు**



**జమ్మికుంట, జనవరి 1 ( నినాదం)**

రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించినప్పుడే రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని హుజురాబాద్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కంచే వేణు తెలిపారు. హుజురాబాద్ లారీ అసోసియేషన్ కార్యాలయంలో రహదారి భద్రత, ట్రాఫిక్ నియమాలపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఇంటి నుంచి బయలుదేరే ప్రతి వాహనదారుడి కోసం కుటుంబ సభ్యులు ఎదురు చూస్తుంటారన్న విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. ప్రమాదాల్లో కుటుంబ పెద్దను కోల్పోతే ఆ కుటుంబం తీవ్ర ఆర్థిక, మానసిక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు.

**హెల్మెట్, సీటుబెల్ట్ తప్పనిసరిగా ఉపయోగించాలి :**

ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించకుండా ప్రయాణించరాదని, కార్లు నడిపేవారు సీటుబెల్ట్ తప్పనిసరిగా పెట్టుకోవాలని తెలిపారు. అతివేగమే ఎక్కువ ప్రమాదాలకు ప్రధాన కారణమని, మద్యం సేవించి వాహనం నడపడం ప్రాణాంతకమని హెచ్చరించారు. మొబైల్ ఫోన్లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం కూడా ప్రమాదాలకు దారితీస్తుందన్నారు. అధిక వేగంతో వాహనాలు నడపడం వల్లే ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని, ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ ఇతరులకు ఇబ్బంది కలగకుండా జాగ్రత్తగా వాహనాలు నడపాలని సూచించారు. రోడ్డు భద్రతపై ప్రజలకు పూర్తి స్థాయి అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రయాణికులను తరలించే ఆటోలు, జీపులు, ప్రైవేటు వాహనాలు నిర్ణీత పరిమితికి మించి ప్రయాణికులను తీసుకెళ్లకూడదన్నారు. ప్రమాదాల నివారణకు నిరంతరం వాహన తనిఖీలు నిర్వహిస్తున్నామని,మద్యం తాగి వాహనాలు నడిపేవారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో రవాణా శాఖ సిబ్బంది, ట్రాన్స్పోర్ట్ కానిస్టేబుల్ కత్తుల నాగరాజు, హోంగార్డ్ బుర్ర సురేష్, లారీ అసోసియేషన్ ఓనర్లు, డ్రైవర్లు పాల్గొన్నారు.

## న్యూ ఇయర్ వేడుకల్లో సర్పంచ్ అజయ్ కుమార్

**భీమదేవరపల్లి జనవరి 1 (నినాదం);**

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం లోని గట్లనర్సింగాపూర్ గ్రామపంచాయితీ కార్యాలయంలో 2026 నూతన సంవత్సర వేడుకలు సర్పంచ్ బొల్లంపల్లి అజయ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు గ్రామ ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమములో గ్రామ ఉప సర్పంచ్ బోడిగే శ్రీనివాస్, కార్యదర్శి గుడికంధుల మధు, వార్డు సభ్యులు దుర్శనపెల్లి మంగ, పెద్దబోయిన రమాదేవి, మేరుగు శోభ, సంగ ఐలయ్య, కాసనగొట్టు సాయిరాం, చిలుక ప్రమోద్, మాద్దుల అమర్, అంగిడి రాజమ్మ, మంద పద్మ, బొల్లంపల్లి రాజయ్య, మొలుగు కవిత , గ్రామపెద్దలు, వివిధ పార్టీల నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.




# నినాదం

## తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

శుక్రవారం 2 జనవరి 2026


## బిజెఎల్‌పి నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డిని కలిసిన సర్పంచ్ రాచకొండ సాగర్



**నిర్మల్ ప్రతినిధి,(హైదరాబాద్)జనవరి1.(నినాదం):** హైదరాబాద్ లో తెలంగాణ రాష్ట్ర బీజేఎల్పి నేత, ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సరం సందరరేగా పుష్పగుచ్చం అందించి శాలువాతో సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన బిజెపి జిల్లా కార్యాలయ కార్యదర్శి, సర్పంచ్ రాచకొండ సాగర్, సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ అంకం శ్రీనివాస్ తదితరులు ఉన్నారు. గ్రామ అభివ ృద్ధి పనుల కొరకై పలు అంశాలపై చర్చించడం జరిగింది. వారు సానుకూలంగా స్పందిస్తూ గ్రామాభివ ృద్ధి కొరకు తోడ్పాటును అందిస్తారని తెలపడం జరిగింది.

## పదోన్నతి పొందినందున అభినందించిన పలువురు ఉన్నతాధికారులు



**నిర్మల్ ప్రతినిధి, జనవరి 01.(నినాదం):** నిర్మల్ జిల్లా ఎస్పీగా విధులు నిర్వహిస్తున్న డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ సీనియర్ ఎస్పీ గా పదోన్నతి పొందిన సందరరేగా జిల్లా పోలీసు యంత్రాంగం, పలువురు ఉన్నతాధికారులు, అధికారులు మరియు సిబ్బంది జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణ, ప్రజాభద్రత, పోలీస్ వ్యవస్థలో చేపట్టిన సమర్ధవంతమైన చర్యలను ప్రశంసిస్తూ, భవిష్యత్తులో కూడా మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని వారు ఆకాంక్షించారు.జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణకు, ప్రజల భద్రతకు,పటిష్ట చర్యలు తీసుకుంటామని తెలిపారు.ప్రజలకు అందుబాటులో ఉండే పోలీసింగ్ విధానాన్ని కొనసాగిస్తూ, మహిళలు, పిల్లలు, వ ృద్ధుల భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తామని, నేర నియంత్రణలో సాంకేతిక పరిజ్ఞానాన్ని మరింత విస్తృతంగా వినియోగిస్తామని పేర్కొన్నారు.

## జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల గోడప్రతులను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్



**నిర్మల్ ప్రతినిధి, జనవరి 01.(నినాదం):**
జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, గురువారం సాయంత్రం కలెక్టరేట్లోని తన చాంబర్లో జాతీయ రహదారుల భద్రత మాసోత్సవాలు -2026 కు సంబంధించి సంబంధించిన గోడ ప్రతులను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జనవరి ఒకటవ తేదీ నుంచి 31 వ తేదీ వరకు జాతీయ రహదారుల భద్రత మాసోత్సవాలు ఘనంగా నిర్వహించాలని అన్నారు. రోడ్డు భద్రత నియమాల పట్ల ప్రజల్లో అవగాహన కలిగేలా రోజువారిగా కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఈ గోడప్రతుల ఆవిష్కరణ కార్యక్రమంలో ఆర్టీవో దుర్గాప్రసాద్, డిపిఆర్ఓ విష్ణువర్ధన్, రవాణా శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇరు వర్గాల పార్టీ నాయకులు సంయమనం పాటించాలి



**మంథని జనవరి 1 (నినాదం):**
మంథనిలో ప్రధాన పార్టీపైన బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సంయమనం పాటించాలని కాళేశ్వరం ముక్తేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ అవధాని మోహన్ శర్మ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మంథనిలో ప్రధాన పార్టీ నాయకులు అసభ్య పద జాలం ఉపయోగించి మాట్లాడడం సమంజసం కాదని పేర్కొన్నారు. ప్రజా సమస్యలు మరచి, అసహ్యంగా కార్యకర్తలు తిట్టుకోవడం సబబు కాదని ఆయన పేర్కొన్నారు. వ్యక్తిగత దూషణలు మానాలని ఆయన తెలిపారు. ప్రజలు అన్ని విషయాల గమనిస్తున్నారని ఆయన తెలిపారు. ఇప్పటికైనా ప్రధాన పార్టీ నాయకులు ప్రజా సంక్షేమం పైన ద ృష్టి పెట్టాలని ఆయన హితవు పలికారు.

## బాలికల కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ గా ఉష



**మంథని జనవరి 1( నినాదం)**
మంథని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ ఎఫ్ ఏ సీ గా ప్రిన్సిపాల్ ఉష గురువారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ కళాశాలలో ప్రిన్సిపాల్ గా పనిచేసిన సయ్యద్ సలీం బుధవారం పదవి విరమణ పొందడంతో బాలుర కళాశాల ప్రిన్సిపాల్ కు ఇన్చార్జి బాధితులు అప్పగించారు. ఈ సందరరేగా ప్రిన్సిపల్ ఉషా మాట్లాడుతూ అధ్యాపకులు, సిబ్బంది సహకారంతో కళాశాలలో ఉత్తమ ఫలితాలు సాధించేలా క ృషి చేస్తామన్నారు. అధ్యాపకులు, సిబ్బంది ప్రిన్సిపల్ ఉషను శాలువాతో సన్మానించారు.

## ఉత్పత్తి, ఉత్పాదకతతో పాటు సంక్షేమానికి ప్రాధ్యానం

**యైటింక్లయిన్ కాలనీ, జనవరి 01(నినాదం):**
బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకతతో పాటు కార్మికుల, కార్మిక కుటుంబాల సంక్షేమానికి యాజమాన్యం అధిక ప్రాధ్యానమిస్తోందని రామగుండం రీజియన్-2 ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య అన్నారు. డిసెంబర్ మాసంలో డివిజన్ పరిధిలో సాధించిన బొగ్గు ఉత్పత్తి, రవాణా పై గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి అర్జీ-2 ఏరియాకు కేటాయించిన ఉత్పత్తి లక్ష్యాలలో 65,84,600 టన్నులకు గాను 65,70,957 టన్నులతో 100% బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించినట్లు తెలిపారు. అలాగే డిసెంబర్ మాసానికి గాను లక్ష్యాలలో 11,31,600 టన్నులకు గాను 10,57,106 టన్నులతో 93%, ఓవర్ బర్డ్ తొలగింపు లక్ష్యాలలో 52,50,000 క్యూబిక్ మీటర్లకు గాను 62,76,962 క్యూబిక్ మీటర్లతో 120%, అలాగే 2025-26 ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు 4,30,00,000 క్యూబిక్ మీటర్లకు గాను 4,22,87,249 క్యూబిక్ మీటర్లతో 98% శాతం ఉత్పత్తి లక్ష్యాలను సాధించిన్నట్లు పేర్కొన్నారు.

## దురలవాట్లకు దూరంగా

# టోర్నమెంట్స్ నిర్వహణ

### ఓదెల మల్లన్న డైరెక్టర్ సామల యమున



**సుల్తానాబాద్, డిసెంబర్ 01(నినాదం):**
దురల్వాట్లకు దూరంగా యువకులు ప్రతి యేటా టోర్నమెంట్స్ నిర్వహిస్తున్నారని పెద్దపల్లి జిల్లా ఓ దెల మల్లన్న డైరెక్టర్ సా మల యమున స్పష్టం చే శారు.సుల్తానాబాద్ మున్సిపల్ కేంద్రంలోని దర్గా వీధిలో యువకులు బుధవారం రాత్రి నూతన సం వత్సర వేడుకలనువినూత్నంగా జరుపుకున్నారు. డిసెంబర్ 31 రాత్రి యువకులు దురలవాట్లవైపు వెళ్ళకుండా వీధి యువకులంతా ఒకే చోట కలిసిక ట్టుగా గత 10 సంవత్సరాలుగా షటిల్ ఫ్రెండ్లీ టో ర్నమెంట్స్ జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుం ద అని, ఈ యేడు కూడా టోర్నమెంట్స్ నిర్వహిం చి బహుమతులను అందజేశారు. ఒకే చోట విం దు భోజనం చేశారు. నూతన సంవత్సర వేడుక లు ఇలా జరుపుకోవడం అందరికీ స్పూర్తిదాయక మని ఈ సందరరేగా ఓదెల దేవస్థానం డైరెక్టర్ సా మల యమున అన్నారు. ఈ కార్యక్రమంలో టోర్న మెంట్స్ నిర్వాహకులు పుచ్చు, సలీం, గోరే, నవీద్, సాజిద్, సల్మాన్, సీనియర్ పాత్రికేయులు హరిక ృ ష? తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన అధికారులు



**నిర్మల్ ప్రతినిధి, జనవరి 1(నినాదం):**
జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ కు, నూతన సంవత్సరం సందరరేగా గురువారం సాయంత్రం కలెక్టరేట్లోని తన చాంబర్లో పలువురు అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందరరేగా కలెక్టర్ కు నోటు పుస్తకాలు, పూల మొక్కలు, పుష్ప గుచ్చాలను అందించారు. మిఠాయిలు తినిపించి, కేకులు కట్ చేశారు. పలు శాఖల, ఉద్యోగ సంఘాలకు చెందిన డైరీలు, క్యాలెండర్లను ఆవిష్కరించారు.ఈ సందరరేగా కలెక్టర్ మాట్లాడుతూ, అధికారులకు ఉద్యోగులకు సిబ్బందికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. గత సంవత్సరం ఉద్యోగులందరూ క్రమశిక్షణతో విధులు నిర్వర్తిస్తూ, జిల్లా ప్రగతిలో కీలక ప్రాత్ర పోషించారని తెలిపారు. ఈ ఏడాదిలో కూడా రెట్టించిన ఉత్సాహంతో పని చేస్తూ, జిల్లాను అన్ని రంగాలలో ముందు వరుసలో ఉంచాలని పేర్కొన్నారు. కలెక్టర్ కు శు భాకాంక్షలు తెలిపిన వారిలో అదనపు కలెక్టర్ రెవెన్యూ కిషోర్ కుమార్ తో పాటు, రెవెన్యూ, పంచాయతీ, జిల్లా పరిషత్, విద్య, ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ సంక్షేమ, ఖజానా, వ్యవసాయ, గ్రామీణాభివ ృద్ధి, ప్రణాళిక, పౌర సరఫరాల, యువజన క్రీడల, భూ కొలతల శాఖల అధికారులు, కలెక్టర్ కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది, తహసిల్దార్ లు, ఎంపీడీవోలు, ఇతర అధికారులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ నిర్మల్ డిపో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు



**నిర్మల్ ప్రతినిధి, జనవరి 01.(నినాదం):**
ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ నాగిరెడ్డి ఆదేశానుసారం నిర్మల్ డిపోమేనేజర్ కే పండరి ఆధ్వర్యంలో ఆర్టీసీ నిర్మల్ డిపోలో జాతీయ రోడ్డు మాసోస్సావాలు నిర్వహించారు.ఈ కారుక్రమానికి ముఖ్య అతిథిగా ఏ.ఎం.వి.ఐ.అసిఫ్ హాజరయ్యారు.రోడ్డు భద్రత మనందరి బాధ్యత అని ప్రతి ఒక్కరు విధిగా రోడ్డు నిబంధనలు పాటించాలని ఆయన తెలిపారు.బస్సులోని ప్రయాణికులు మనలని నమ్మి మన బస్సులో ప్రయాణిస్తున్నారని, వారి నమ్మకాన్ని వమ్ముచేయొద్దని సెల్ మాట్లాడుతూ బస్సు నడపవద్దని సూచించారు.డిపోమేనేజర్ మాట్లాడుతూ ముందరి వాహనానికి సైడ్ కొట్టేముందు ఎదురుగా వస్తున్న వాహనాలను గమనించాలని, మద్యం సేవించి బస్సు నడపొద్దని అతివేగంగా అజాగ్రత్తగా బస్సు నడపొద్దని సూచించారు.ఈ మసోసావాలు 01.01.2026 నుండి 31.01.2026 వరకు కొనసాగుతాయని తెలిపారు.కార్యక్రమములో అసిస్టెంట్ మేనేజర్ దేవాపాల, అసిస్టెంట్ ఇంజనీయర్ ( ఎమ్ )నవీన్ కుమార్ డ్రైవర్లు కండక్టర్లు మెకానిక్ లు పాల్గొన్నారు.

# విషాదంలోనూ చూపు సజీవం

### కౌసల్య కార్నియాలు దానం
### మరణంలోనూ మానవత్వం :
### నేత్రదానం చేసిన కుటుంబం



**గోదావరిఖని, జనవరి 1 (నినాదం):**
గోదావరిఖని స్వతంత్ర చౌక్‌లో నివాసం ఉన్న లయన్స్ క్లబ్ సీనియర్ సభ్యుడు, ప్రముఖ వ్యాపారవేత్త బుర్ర రమణయ్య భార్య కౌసల్య (64) గురువారం తెల్లవారుజామున గుండెపోటుతో మృతి చెందారు.ఈ విషాదంలోనూ మానవత్వానికి అద్దం పట్టింది వారి కుటుంబం. భార్యను కోల్పోయిన దుఃఖంలోనూ, మరో ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించాలనే మహత్తర నిర?యం తీసుకుని, భర్త రమణయ్యతో పాటు కుమారులు శ్రీకాంత్, బాలాజీ, కుమార్తెలు శ్రీలక్ష్మీ, లావణ్య ముందుకు వచ్చారు.రామగుండం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో, ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్ టెక్నీషియన్ ప్రదీప్ నాయక్ సహకారంతో కౌసల్య కార్నియాలను సేకరించి హైదరాబాద్ ఐ బ్యాంక్‌కు తరలించారు. నేత్రదాత కుటుంబాన్ని లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ఎల్లప్ప, కార్యదర్శి సారయ్య, కోశాధికారి రాజేంద్ర కుమార్, రీజియన్ ఛైర్మన్ కజాంపురం రాజేందర్, జీఎంటీ బంక రామస్వామి, జోన్ ఛైర్మన్ పి. మల్లికార్జున్, సీనియర్ లయన్స్ సభ్యులు గంగాధర్, తిలక్ చక్రవర్తి, బీసీగోపాల్ త్రివేది, అన్నపూర? త్రివేది, పెషాలి చక్రవర్తి, ఆకుతోట సత్యనారాయణ, రంగమ్మ తదితరులు అభినందించారు. నేత్రదాతకు జోహార్లు అర్పించారు.అలాగే సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు శ్రవణ్‌కుమార్, కార్యదర్శి లింగమూర్తి, ప్రతినిధులు సానా రామక ృషా?రెడ్డి, నూక రమేష్, మారెల్లి రాజిరెడ్డి, లగిశెట్టి చంద్రమౌళి, భీష్మాచారి, వాసు తదితరులు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేసి, కుటుంబానికి సానుభూతిని తెలిపారు.కార్నియాలు దానం చేసిన కుటుంబం స్ఫూర్తిగా నిలిచిందని లయన్స్ క్లబ్, సదాశయ ఫౌండేషన్ అధికారులు కొనియాడారు.

# సమస్య ఏదైనా సత్వర పరిష్కారానికి కృషి





**సుల్తానాబాద్, జనవరి 01(నినాదం):**
సమస్య ఏదైనా సత్వర పరిష్కారానికి క ృషి చేస్తా నని సర్పంచ్ ఉప్పు లక్ష్మి స్పష్టం చేశారు. చెరువు తూము ఏళ్ల తలబడి కూరుకుపోయిన కాల్వను సొంత డబ్బులతో మరమ్మత్తులు చేయించి ప్రజా సేవలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నా రు.సుల్తానాబాద్ మండలం మంచరామిగ్రామం లో గతఐదుసంవత్సరాలుగా చెరువు తూము కిం ద రైతుల పొలాలకు నీళ్లు వెళ్లే కాలువ పూర్తిగా కూలిపోయి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు,ఈ సమస్యను గుర్తించిన గ్రామ సర్పంచ్ ఉప్పు లక్ష్మీ సుమారు లక్ష రూపాయల వరకు సొంత ఖర్చుల తో కాలువ బెడ్డు, సీసీ పనులను మరమ్మతులు పూర్తి చేసి, రైతుల పొలాలకు నీటిని విజయవం తంగా వదిలారు. దీంతో ఎండి పోతున్న పంటల కు మళ్లీ జీవం పోసినట్లయ్యిందని రైతులు హర్షం వ్యక్తం చేశారు.

## ముసాయిదా ఓటరు జాబితా ప్రదర్శన



**గోదావరిఖని, జనవరి 1 (నినాదం):** రామగుండం నగర పాలక సంస్థ ముసాయిదా ఓటరు జాబితాను గురువారం నోటీస్ బోర్డు పై ప్రదర్శించారు. జాబితాలో పేర్లకు లేదా చిరునామాలకు సంబంధించి ఏవైనా అభ్యంతరాలను లిఖిత పూర్వకంగా సమర్పించాలని అధికారులు సూచించారు.ముసాయిదా జాబితా పై రాజకీయ పార్టీ ప్రతినిధులతో చర్చ 5 తేదీన ఉదయం 11 గంటలకు నగర పాలక సంస్థ కార్యాలయంలో జరుగనుందనీ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ (స్థానిక సంస్థలు) జె. అరుణశ్రీ, నగర పాలక సంస్థ కమీషనర్, అడిషనల్ కమీషనర్ మారుతి ప్రసాద్, సెక్రెటరీ ఉమామహేశ్వరరావు, అసిస్టెంట్ సిటీ ప్లానర్ శ్రీహరి, టీపీఎస్ నవీన్, సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్, ఆర్ ఓ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణానికి స్థల పరిశీలన

### -జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**మంథని, జనవరి 1 (నినాదం):**
మంథనిలో తిరుమల తిరుపతి దేవస్థానం ఆలయం నిర్మాణం కోసం స్థల పరిశీలన చేస్తున్నామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.గురువారం ఆయన మంథని లో టీ.టీ.డి దేవాలయం నిర్మాణం కోసం మంథని శివారులో అనువైన స్థలాలను పరిశీలించారు. అనంతరం లక్కేపూర్ శివాని గూడెం గుట్ట ప్రాంతాన్ని సందర్శించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ మంథని ప్రాంతంలో తిరుమల తిరుపతి దేవస్థానం ద్వారా మంచి దేవాలయం, కళ్యాణ మండపం నిర్మించేందుకు ప్రతిపాదన సమర్పణ కోసం అనువైన స్థలాలను పరిశీలించారు. కలెక్టర్ వెంట మంథని ఆర్.డి.ఓ. సురేష్ ,తహసిల్దార్ ఆరిఫోద్దిన్ , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రాంనగర్‌లో నూతన సంవత్సరం వేడుకలు


### -పాల్గొన్న మనాలి ఠాకూర్



**గోదావరిఖని, జనవరి 1 (నినాదం):**
రామగుండం కార్పొరేషన్ 10వ డివిజన్ రాంనగర్‌లో నూతన సంవత్సరం సందరరేగా కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉల్లంగుల రమేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మనాలి ఠాకూర్ హాజరై కేక్ కట్ చేశారు. అనంతరం స్థానికులతో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఈ కార్యక్రమంలో మహంకాళి స్వామి, ముస్తఫా, జూలికట్ల సతీష్, గుండేటి రాజేష్, గడవేణి ఐలయ్య. మహేశ్వరి, అరుణతో పాటు పలువురు స్థానిక మహిళలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## లక్ష్యసాధనకు 'నూతన' ఉత్తేజంతో ముందుకు సాగుదాం

### -అర్జీ-1 జీఎం డి.లలిత్ కుమార్



**గోదావరిఖని, జనవరి 01(నినాదం):**
య్యాజమాన్యం నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యసాధనకు సమష్టిగా నూతన ఉత్తేజంతో ముందుకు సాగుదామని అర్జీ-1 జీఎం డి. లలిత్ కుమార్ అన్నారు. గురువారం ఏరియా పరిధిలోని జీడీకే-11ఇంక్లైన్, జీడీకే-2,2ఏ, జీడీకే-1,3, జీడీకే సీ.హెచ్.పి, ఏరియా వర్క్ షాప్, ఏరియా హాస్పిటల్,తో అన్ని డిపార్ట్మెంట్స్ లో న్యూ ఇయర్ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. జీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో జీఎం పాల్గొని కేక్ కట్ చేసి మాట్లాడారు. ఉద్యోగులు, కార్మికులు కొత్త ఆలోచనలతో విధులు నిర్వహిస్తూ నూతన ఉత్తేజంతో నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యసాధనకు క ృషి చేయాలని అన్నారు. రక్షణకు అధిక ప్రాధాన్యతనిస్తూ ప్రమాదరహిత సింగరేణి లక్ష్యంగా ముందుకు సాగాలని సూచించారు. ఏరియా అధికారులకు ,యూనియన్ ప్రతినిధులకు మరియు ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులకు 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరం అందరూ సుఖ సంతోషాలతో , ఆయురారోగ్యలతో ఉండాలని ఆకాంక్షించారు. గుర్తింపు సంఘం డిప్యూటీ జనరల్ సెక్రటరీ మడ్డి ఎల్లయ్య, ఎస్ ఓటు జియం శ్రీ కే.చంద్రశేఖర్, ఏరియా ఇంజనీర్ కే.రామ్మోహన్, పర్సనల్ మేనేజర్ పాల్గొన్నారు.